జిల్లా కేంద్రంలో ఈదురుగాలుల వర్షం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శుక్రవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. గడియారం చౌరస్తా, బస్టాండ్, రాంనగర్, బోయపల్లి, వీరన్నపేట తదితర ప్రాంతాలలో ఈదురుగాలతో కూడిన వర్షం కురిసింది. పెద్ద పెద్ద చెట్లు ఈ గాల్లో నేలకొరిగాయి. పట్టణం మొత్తంలో ఈ వర్షం కురువక పోవడం గమనార్హం.



నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శనివారం | మే 25. 2024 | www.navatelangana.com

గాలివానకు రోడ్డుపై నేలకొరిగిన భారీ వృక్షం

నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని కొరతండ గ్రామపంచాయతీలో గల బదిలీ తండా వద్ద శుక్రవారం విపరీతమైన గాలివాన కురిసింది. దీంతో రోడ్డుపై ఉన్న భారీవృక్షం విరిగి పోయింది. దీంతో రాకపో కలకు ఇబ్బందిగా మారిందని ప్రయాణికులు, స్థానికులు అభిప్రాయపడ్డారు.



ధీమా ఎంతో.. బెంగ అంతే..!

- పార్లమెంట్ ఫలితాలపై ఉత్కంఠ
- పోలింగ్ సరళి పట్టణం ప్రతిపక్షం.. గ్రామం అధికార పక్షం
- కొడంగల్, షాద్‌నగర్, జడ్చర్లపై కాంగ్రెస్ ఆశలు
- కమలం మదిలో లక్షల మెజార్టీ .. మనసులో బెంగ
- కారు స్పీడ్ తగ్గిన.. స్థానికత కోసం నిలబెట్టుకున్న ఓట్ల
- తీర్పు కోసం జూన్4 వరకు ఆగల్సిందే

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

సరిగ్గా మరో 8 రోజులు.. నేతల తలరాతలు మారే.. తీర్పు కోసం వేచి చూడవలసిన సమయం... లోక్సభ ఎన్నికల పోలింగ్ ముగిసి 12 రోజులు గడచిన గెలుపో టముల పై, పోలింగ్ సరళి పై ఇంకా నియోజకవర్గాలలో ఎడతెగని చర్చలు నేతలను పట్టిపీడిస్తూనే ఉన్నాయి. సర్వేల అంచనాలు ఎలా ఉన్నా ఫలితాల కోసం జూన్ 4 వరకు ప్రతి ఒక్కరూ ఎదురు చూడాల్సిందే. మహబూబ్ నగర్ పార్లమెంట్‌కు పోటీ చేసిన అభ్యర్థులతో పాటు వారి అను చరులు రాజకీయ పార్టీల నేతలు ప్రతిరోజు తమకు వచ్చిన ఓట్ల వివరాలపై పోలింగ్ సరళి పై సైలెంట్ ఓటు బ్యాం కుపై ఎవరికి వారు లెక్కలు వేస్తూ మల్లగుల్లలు పడు తున్నారు. క్షేత్రస్థాయిలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఈ సారి ఓటింగ్ పరిస్థితి ఎలా ఉందన్న అంశంపై ద్వితీయ శ్రేణి నేతల నుంచి వివరాలు రాబడుతూ కూడికలు, తీసివేతలతో కాలం విలదీస్తున్నారు. గతంలో జరిగిన ఎన్నికలకు ఈసారి జరిగిన ఎన్నికలకు ఓటింగ్ భిన్నంగా ఉండడంతో ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలలో ఆ పార్టీకి మెజార్టీ ఎంత అసెంబ్లీ ఫలితాలు కంటే ఈసారి ఎంత మేరకు ఓట్ల అత్యధికత తగ్గిందనే అంశాలపై మెజార్టీ ఎంతోనని లోతుగా విశ్లేషిస్తున్నారు. ఈనెల 13న జరిగిన లోకసభ ఎన్నికలలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో సంబంధించి 71.2శాతం నమోదయింది. మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో మొత్తం 16,82,470 ఓట్లు ఉండగా 12,18,587 ఓట్లు పోలైనాయి.అత్యధికంగా జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గంలో పోలుగా అత్యల్పంగా జిల్లా కేంద్రంలోని మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ నమోదైంది. నియోజకవర్గ పరిధిలోని మహబూబ్ నగర్ , మక్తల్, నారాయణపేట పట్టణంలో మధ్యతరగతి ప్రజలు అధికంగా ఉండడం హిందూ భావజాలం ఎక్కువగా చర్చ జరగడం వలన ఈ ప్రాంతాలలో ఓట్లు ఎక్కువ శాతం బీజేపీ వైపు ముగ్గు చూపినట్లుగా రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. జిల్లా కేంద్రంలో 60000 పైగా ముస్లింలు 18000 పైగా దళిత క్రిస్టియన్ ఓట్లు 27 వేలు పైగా రెడ్డి సామాజిక ఓట్లు పోలీస్ శాఖ కుటుంబాల ఓట్లు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపినట్లు పలువురు చర్చించు కుంటున్నారు. దేవరకద్ర నియోజకవర్గ మొత్తం గ్రామీణ ప్రాంతంతో కూడి ఉన్నప్పటికీ మాజీ బీఆర్ఎస్ పార్టీ శాసన సభ్యులు మొత్తం వారి క్యాడర్ బీజేపీ వైపు ముగ్గు చూపినట్లు చర్చ జరుగుతున్నది. అదే నియోజకవర్గంలో తోపాటు గ్రామీణ ప్రాంతాలలో బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు వచ్చే గ్రామ పంచాయితీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటింగ్ శాతాన్ని తమ వైపే నిలబెట్టుకున్నారని చర్చ కూడా ఉన్నది. ఇక రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సంతాన నియోజకవర్గం కొడంగల్ లో మొత్తం పోలైన ఓట్లలో 40 నుంచి 50% ఓట్లు కాంగ్రెస్ వైపు ముగ్గు చూపినట్లు తెలుస్తున్నది. షాద్నగర్ జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గాలలో కూడా ఓటర్లు కాంగ్రెస్ వైపు నిలబడ్డారని స్థానిక లీడర్లను అభిప్రాయాలు తీసుకొని ఆ పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు. ఈ పార్లమెంటు పరిధిలో మొత్తంగా పట్టణంలో నివాసముండే ఓటర్లు బీజేపీ వైపు ముగ్గు చూపగా గ్రామీణ ప్రాంతాలలో యువత మినహాయించి ఓటర్లంతా కాంగ్రెస్, బీఆర్ఎస్ వైపే నిలబడ్డట్లు ఆయా రాజకీయ పార్టీల నాయకులు గట్టిగా నమ్ముతున్నారు. 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన గులాబీ దళం అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే 4 నెలల్లోనే పార్టీ అగ్రనాయకత్వం ఎన్నికలలో తలపడే విషయంలో గట్టిగా నిలబడకపోయినా, గ్రామీణ ప్రాంత స్థానిక నాయకులు గట్టిగా కారు స్పీడు తగ్గిన ఓటింగ్ శాతాన్ని నిలబెట్టుకున్నామని స్థానిక నాయకత్వం విశ్వసి స్తున్నది. ఇక ఈ పార్లమెంటు నియోజక వర్గంలో ఎమ్మెల్యేకు కూడా పోటీ లేని నాయకత్వం ఉన్న, ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగానే మక్తల్ నారాయణపేట మహబూబ్నగర్ తో పాటు మండల స్థాయి నాయకత్వం కూడా కాంగ్రెస్ వైపు పోయిన హిందుత్వం ఎజెండా, మోడీ ఫోటోతో డీకే అరుణమ్మ గట్టిగా నిలబడి పోరాడిన దని పలువురు అనుకుంటున్నారు. ఎన్నికలు ముగిసిన తరువాత ఎవరిని పలకరించిన ఏ నోట విన్న బీజేపీ గెలుపు తథ్యం అన్న మాటలు వినిపిస్తున్నాయి. లక్షల మెజార్టీ వస్తుందని అభ్యర్థితో పాటు హిందుత్వ వాదులు బహిరంగంగా ప్రక టన ఇస్తున్నప్పటికీ మనసులో బూతులు నాయకత్వం లేని చోట ఎలా అధికార పార్టీకి పోటీ ఇస్తాం.. ఎంత మెజార్టీ వస్తుందని బెంగతో ఉన్నట్లు ద్వితీయ శ్రేణి నాయకత్వం చర్చించు కుంటున్నారు. ఇక రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ జిల్లాకు చెందిన వ్యక్తి కావడం, ప్రభుత్వం పై పెద్దగా వ్యతిరేకత లేకపోవడం, ఇక్కడ ఓటమి జరిగితే అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని చర్చను క్రింది స్థాయికి తీసుకుపోవడం ఏడు అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉండడం ఆ పార్టీ గెలుపుకు కలిసొస్తుందని నాయకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్ ప్రాంతంలో 40, 50శాతం మెజార్టీ వస్తుందని తరవాత షాద్‌నగర్, జడ్చర్ల నియోజకవర్గాలలో పై చేయిసాధిస్తామని నాయకులు అంచనా వేస్తున్నారు. క్షణ క్షణం మూడు పార్టీల నాయకులు కూడికలు తీసివేతలతో తలలు పట్టుకుంటూ తమదే గెలుపు అంటూ మేమంటే మేమే గెలుస్తామని ధీమాతో ఓటర్ నాడీ సరిగ్గా అంచనా వేయలేక మనసులో బెంగా పడుతున్నారు. మరో వారం రోజులు ఈ ఉత్కంఠకు తెర పడేవరకు అందరూ ఎదురు చూడాల్సిందే. తెలంగాణ రాష్ట్రంలో అందరి చూపు నేడు మహబూబ్‌నగర్ పార్లమెంటు వైపు ఉన్నది. రాష్ట్ర ముఖ్య మంత్రి జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందా లేక ప్రజలు చర్చించుకుంటున్న కమలం జెండా ఎగురుతుందా తెలుసుకునేందుకు వారం రోజులు వేచి చూడాల్సిందే మరి.







నాసిరకం విత్తనాలను.. కొనుగోలు చేసి మోసపోవద్దు

- విత్తనాలు కొనేముందు రసీదు తప్పనిసరి
- వ్యవసాయ శాఖ మండల అధికారి ప్రశాంత్ రెడ్డి



నవతెలంగాణ - బాలానగర్

రోహిణి కార్తె ప్రారంభం కావడంతో వర్షాలు పడుతున్న దృష్ట్యా రైతులు నాసిరకం విత్తనాలను కొనుగోలు చేసి నష్టపోవద్దని వ్యవసాయ శాఖ మండల అధికారి ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాలానగర్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో రైతులకు విత్తనాలపై అవగాహన సదస్సు కల్పించారు. ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనే ముందు రసీదు తప్పని సరిగా తీసుకోవాలని, తీసుకున్న రశీదులను జాగ్రత్తగా భద్ర పరుచుకోవాలని అన్నారు. బ్రాండెడ్ కంపెనీ విత్తనాలనే వాడు కోవాలని రైతులను కోరారు. పత్తి . మొక్కజొన్న తదితర విత్తనాలను పేరున్న కంపె నీలనే కొనాలని సూచించారు . షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ ప్రాం తాల్లో కొన్నప్పుడు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

బుద్ధ విగ్రహానికి భూమి పూజ

నవతెలంగాణ - హన్వాడ



మండలంలోని బుద్ధారం గ్రామంలో బుద్ధ ఆరామ నిర్మాణ కమిటీ అధ్యక్షులు బాలకృష్ణయ్య ఆధ్వర్యంలో బుద్ధ విగ్రహానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా థాయిలాండ్ దేశానికి చెందిన బంకేజీ సులేమాన్,ఉపెక్కా మేనరబుల్ హైదరాబాద్ , తెలంగాణ రాష్ట్ర బీఎస్ఐ అధ్యక్షులు పరంధాములు , ఉపాధ్యక్షులు డాక్టర్ వెంకటేశ్వర్లు , డాక్టర్ రాజేశ్వరరావు,బీఎస్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు డాక్టర్ నాగయ్య, ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పంచశీల జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బుద్ధుని మార్గంలో నడవాల్సిన అవసరం ఉందని అన్నారు సమాజంలో ఆలోచన విధానం మారాలంటే బుద్ధుని మార్గంలో నడవాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధారం మాజీ సర్పంచ్ చెన్నయ్య తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వెంకటయ్య నాయ కులు జంబులయ్య, నాగన్న, సీహెచ్ వెంకట్ ,రావుల , బాలకృష్ణయ్య , సీహెచ్ రాజు, వెంకటేశ్వరమ్మ , స్వాతి, పెద్దదర్పల్లి వెంకటయ్యలతో పాటు బీఎస్ఐ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లను.. ప్రారంభించిన స్పెషల్ ఆఫీసర్

నవతెలంగాణ - బాలానగర్



మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా దుస్తుల పంపిణీ ఏర్పాటు చేయటంతో శుక్రవారం బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామ ంలో మండల స్పెషల్ అధికారి బాబురావు, మండల మహిళా సమాఖ్య ఏపీఎం నాగరాజు ప్రారంభించారు. మొత్తం 4200 దుస్తులను కుట్టి ప్రభు త్వానికి అప్పజెప్పాల్సిందిగా కోరారు. ఈ దుస్తులు బట్ట ప్రభుత్వం మండల మహిళా సమాఖ్యకు అప్పజెప్పిందని ఒక్కొక్క డ్రెస్ కు రూ.50 రూపాయలు ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు .ఈ దుస్తులు వచ్చే నెల 15 లోపు ప్రభుత్వానికి అప్పజెప్పాలని సూచించారు. మహిళా సమా ఖ్యకు చెందిన కుట్టు మిషన్ వచ్చిన సంఘాలు దుస్తులను కుడుతున్నట్టు తెలిపారు.

ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలలో .. భక్తుల సందడి

నవ తెలంగాణ - ఇటిక్యాల

బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి రథోత్సవ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు. అదేవిధంగా జాతర సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున నుంచి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కృష్ణా నది లో పవిత్ర పుణ్య స్థానాలు ఆచరించి శ్రీ అంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి భక్తులు దాసంగం పెట్టి నైవేద్య సమర్పణ చేసుకున్నారు. పుణ్యక్షేత్రం లోని ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి, తిను బండరాల దుకాణ షాపులు, ఇతర షాపులు రద్దీగా నే ల్కొన్నాయి. జాతరకు వచ్చిన భక్తులకు ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్, కోదండపురం ఎస్ఐ, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.



ఆదర్శ పోలీస్‌గా తయారు కావాలి

- మల్టీ జోన్-11 ఐజీ. జీ. సుధీర్‌బాబు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

సమాజంలో ఆదర్శవంతమైన పోలీస్ అధి కారిగా తయారవ్వాలని మల్టీ జోన్-II ఐజీ. జీ. సుధీర్‌బాబు అన్నారు. శుక్రవారం జిల్లా శిక్షణా కేం ద్రం జడ్చర్ల పోలీస్ శిక్షణ కేంద్రాన్ని సందర్శిం చారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం చేయడంతో సమాజసేవలో పాల్గొన్నట్లే అని అన్నారు, మీరందరూ చాలా నిబద్ధ తతో పని చేయాలని, అనునిత్యం ఇండోర్ , అవుట్డోర్ పై శిక్షణ నందు దృష్టి సారించి నాలెడ్జ్ పెంచుకొని సమాజం గర్వించేటట్లు విధులు నిర్వహించాలన్నారు.ప్రస్తుతం ప్రజలను మోసం చేసే విధానాలు చాలా మారాయి, అందులో ముఖ్య మై నది సైబర్ నేరాలు సైబర్ నేరాల పట్ల మంచి శిక్షణ తీసుకొని ప్రజలలో సైబర్ నేరాల అవగాహన కల్పించాలన్నారు. ఎంత క్రమశిక్షణగా ఉంటే అంత మంచిదని , అలాగే మంచి శిక్షణ పొందగ లుగు తారన్నారు. మీరందరూ మంచి శిక్షణ పొంది, శిక్షణ కేంద్రానికి , మీ జిల్లాకు మంచి పేరు తీసుకు రావా లని అన్నారు. అనంతరం మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ చిత్తరంజన్, అదనపు ఎస్పీ రాములు, డీఎస్పీలు నర్సింలు, మహబూబ్ న గర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ఇంటర్ పరీక్షలు ప్రారంభం : డీఐఈఓ

- మొదటి రోజు పరీక్షకు 196 మంది గైర్హాజరు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియేట్ ప్రథమ, ద్వితీయ సం. సప్లమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా. శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలియజేసారు. శుక్రవారంజిల్లాలో తొలి రోజు తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ, అరబిక్ ద్వితీయ భాష పరీక్ష నిర్వహించబడింది. 21 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం మొత్తం 1696 మంది విద్యార్థులకు గాను 1573 మంది హాజరయ్యారు. 123 మంది విద్యా ర్థులు గైర్హాజరయ్యారు. హాజరైనవారిలో మొత్తం ప్రథమ సం.1356 జన రల్, 217 ఒకేషనల్ విద్యార్థులున్నారు. రెండవ సంవత్సరం మొత్తం 700 మంది విద్యార్థులకు గాను 627 మంది హాజరయ్యారు. 73 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హాజరైనవారిలో మొత్తం ద్వితీయ సం.538 జనరల్, 89 ఒకేషనల్ విద్యార్థులున్నారు. తొలి రోజు డీఈసీ బృందం పలు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల కేంద్రాలను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. కేంద్రాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సూచనలు చేశారు. ఇంటర్ బోర్డు నియమ నిబంధనల మేరకు పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 వరకు నిర్వహించారు. తొలి రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు కోసం ఏర్పాటు చేశారు. పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు సకా లంలో పరీక్ష కేంద్రాలకు చేరుకొనేలా తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్అమలు చేస్తూ, సమీపంలోని జెరాక్స్ ంద్రాలను మూసి ఉంచేలా చర్యలు చేపట్టారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం చీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ సీ.యస్, డిపార్ట్మె ంటల్ అధికారులు, కస్టోడియన్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృం దాలు, డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్ , అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి

- అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్

నవ తెలంగాణ - మిడ్జిల్

ప్రజలకు జ్వరం వస్తే వెంటనే వైద్య సిబ్బంది స్పందించి ప్రజలను అప్రమత్తం చేయాలని చలి జ్వరం వస్తే ప్రజలు వెంబడే వైద్య దగ్గరకు వెళ్లాలని జోనల్ మలేరియా అసిస్టెంట్ డైరెక్టర్ విజయ కు మార్ , సబ్యూనిట్ అధికారి రాజు అన్నారు. గత వారం రోజుల నుంచి మండల కేంద్రంలో ఫీవర్ సర్వే ను ,మెడికల్ క్యాంప్ ను శుక్రవారం పరిశీలించారు. జ్వరాలు వచ్చిన రోగుల ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థి తులు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులను ప్రతిరోజు చేయిం చాలని పంచాయతీ కార్యదర్శి కూడా గ్రామంలో ఎక్కడ సమస్య ఉందో మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని అన్నారు. గ్రామంలో జ్వరాల పట్ల అప్ర మత్తంగా ఉండ లని కేసులు తగ్గే వరకు ఏరియా నీ మానిటరింగ్ చేయమని హెల్త్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అలాగే ఏరియా లో ఫోగింగ్ చెత్త లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి పంచాయతీ కార్యదర్శి సూచి ంచారు. ప్రజలందరూ రానున్న వానాకాలం దృష్టిలో పెట్టుకొని దోమలు పెరగకుండా పరిసరాలలో నీరు లిల్వ ఉండకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యమంలో లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.శివకాంత్, జిల్లా టీం రమేష్ కుమార్ సబ్ యూనిట్ అధికారి, హెల్త్ అసిస్టెంట్ జానకి రాములు ఎంపీడీవో గీతాంజలి , ఎంపీ ఓ అనురాధ ఎంపీ ఓ, పంచాయతీ కార్యదర్శి సాయన్న, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .



మంత్రి జూపల్లికి.. కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

- టీపీసీసీ కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి

నవతెలంగాణ - ధరూర్



కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మిపల్లి గ్రామంలో జరిగిన శ్రీధర్ రెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తూ, హత్య బాధకరం అని, శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులకు గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ, జెడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ ఆదేశాల మేరకూ.. టీపీసీసీ కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ధరూర్ రవి శుక్రవారం ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు. బీఆర్ఎస్ నేత శ్రీధర్ రెడ్డి హత్యను కూడా రాజకీయ హత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని, పూర్తి వివరాలు తెలియదు, ఏం జరిగిందో తెలియదు అంటూనే మాజీ మంత్రి కేటీఆర్ గారు మా నాయకుడు మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు వారిపై ఆరోపణలు చేయడం పనికిమాలిన చర్యగా భావిస్తు వెంటనే జూపల్లి కృష్ణారావు గారికి కేటీఆర్ గారు బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తుండటంతో బీఆర్ఎస్ నాయకులకు ఇక మాట్లాడే అంశాలు లేక కాంగ్రెస్ పార్టీ నాయకులపై నిందారోపణలు చేస్తున్నారని, అవగాహన రాహిత్యంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఐపీఎస్ అధికారి ప్రవీణ్ కుమార్ ఏదేదో మాట్లాడుతున్నారని, వారికి బుద్ధి జ్ఞానం, సంస్కారం లేదని,దమ్ము ధైర్యం ఉంటే ప్రజల సమక్షంలో చర్చకు రండి డని బిఆర్ఎస్ నాయకులకు సవాలు చేస్తున్నాము...జూపల్లి కృష్ణారావు గారు కడిగిన ముత్యం. మచ్చలేని మనిషి అలాంటి మనిషిపై నిందిస్తూ ఆరోపణలు చేయడం మనుకోవాలి,జూపల్లి కృష్ణారావుకు నేరచరిత్ర లేదు..ఆయన తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవి త్యాగం చేసిన త్యాగ ధనుడని, జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన నాటి నుంచి ఆయనపై కుట్రలు చేస్తున్నారని,మా కాంగ్రెస్ నాయకుడు మంత్రి జూపల్లి కృష్ణారావు పై హత్య రాజకీయ, తప్పుడు ఆరోపణలు చేసిన వారందరూ ఆయనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని,లక్ష్మి పల్లి ఘటనలో బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు.

ప్రాణం తీసిన ఈత సరదా..

నవబ్‌పేటలో గల్లంతైన ఆంజనేయులు

బాలానగర్ : మహబూబ్నగర్ జిల్లా నవబ్‌పేట మండలం గ్రామానికి చెందిన మంగలి హరిబాబు కుమారుడు ఆంజనేయులు (26) శుక్రవారం మధ్యా హ్నం తోటి స్నేహితులతో పెద్ద చెరువులో ఈత కొట్టడానికి అందరు కలిసి వెళ్లారు. ఈత కొడుతూ కొంత దూరం పోయిన తర్వాత ఊపిరి ఆడక నీటిలో మునిగిపోయాడు స్నేహితులు గాలించగా దొరకపోవడంతో గ్రామ స్తు లకు సమాచారం చేరవేశారు. గ్రామస్తులు, పోలీసులు శవం కోసం గాలిస్తున్నారు.

నవతెలంగాణ
మనుగడ తెలుగు దినపత్రిక
2
వనపర్తి
శనివారం | మే 25, 2024 | www.navatelangana.com

ప్రారంభమైన ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు గత వార్షిక పరీక్షలు ఫెయిల్ అయిన విద్యార్థులకు సప్లమెంటరీ పరీక్షలు శుక్రవారం ప్రారంభమైనవి. ఉదయం ఇంటర్ ప్రథమ సంవత్సరం, మధ్యాహ్నం రెండో సంవత్సరం పరీక్షలు జరుగుతున్నాయి. ఉదయం జరిగిన పరీక్షలో 109కు గాను 6 గైరాజరైనారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలో 32 కు గాను 2 గైరాజరైనట్లు పరీక్షల నిర్వహకులు తెలిపారు.

రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలను చేపట్టాలి

- టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ.ఖాదర్ పాష



నవతెలంగాణ-వనపర్తి

వేసవి సెలవులు ముగిసేలోపే రాష్ట్రంలోని ఉద్యోగుల బదిలీలు చేపట్టాలని తెలంగాణ జన సమితి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎంఏ.ఖాదర్ పాష శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. మన రాష్ట్రంలోని ఉద్యోగాలు అందరికీ మేలు చేయాలని కోరుతున్నామని తెలిపారు. గత ఆరు సంవత్సరాల క్రితం 2018లో ఉద్యోగులు బదిలీలు జరిగాయన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరగవలసిన సాధారణ ప్రక్రియలను గత ప్రభుత్వం చేపట్టలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య సంవత్సరానికి ఇబ్బంది కాకుండా బదిలీలు చేపట్టాలని ఆదేశించినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఈసీ అనుమతితో వెంటనే రాష్ట్ర ఉద్యోగుల బదిలీలు తక్షణమే చేపట్టాలని, లేని పక్షంలో ఉద్యోగ సంఘాలతో కలిసి తగు కార్యాచరణ ప్రకటిస్తామని టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాషా పేర్కొన్నారు.

చాతిలో నొప్పితో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ - ఆత్మకూర్

మండల పరిధిలోని మోట్లం పల్లి గ్రామంలో చాతిలో నొప్పితో ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగినది. ఇట్టి సంఘటన వివరాలు స్థానిక ఎస్ఐ నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మొట్లపల్లి గ్రామానికి చెందిన మగ్గాల రాములు (42) కూలీ పని చేసే వారిని, మృతుడు రాములు తన భార్య మణెమ్మ, ముగ్గురు కూతుళ్ల హైదరాబాదులో కూలి పని చేసుకుని జీవన కొనసాగిస్తున్నారని, తనకు తరచుగా చాతిలో నొప్పి వస్తుందని మొట్లంపల్లి గ్రామానికి వెళ్లి ఆత్మకూరు చికిత్స చేసుకొని తిరిగి వస్తానని భార్యతో చెప్పి ఈనెల 18న మొట్లంపల్లికి గ్రామానికి వచ్చినట్లు, తనకు ఛాతీలో నొప్పి ఎక్కువ కావడంతో తగ్గడం లేదని మనస్థాపంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో రెండు రోజుల క్రితం ఇంట్లో రేకుల షెడ్డుకు తన భార్య చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాములు ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండడంతో చుట్టుపక్కల వారు చూసి తన భార్యకు ఫోన్ ద్వారా తెలుపగా మృతిని భార్య మనేమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేందర్ పేర్కొన్నారు.

ఈదురు గాలులతో భారీ వర్షం



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణ, మండల పరిధిలోని పట్టణ, గ్రామాలలో శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసినది. దీనితో అక్కడక్కడ చెట్లు కొమ్మలు విరిగిపడినవి. ఆత్మకూరు పట్టణంలోని నేతాజీ నగర్ నందు ఈదురుగాలులకు విద్యుత్తు స్తంభం విరిగిపడడం జరిగింది. దీనితో కాలనీ వాసులు నేతాజీ నగర్‌లో ఇదివరకు ఎన్నోసార్లు విద్యుత్ సిబ్బందికి తెలియచేసిన ఫలితం లేకపోతుందని కాలినవాసులు తెలియపరుస్తున్నారు కావున సమ్మెతా అధికారులు చొరవ తీసుకుని నేతాజీ నగర్‌లో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఆరోగ్య సమస్యల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- మందులు పంపిణీ చేసిన డాక్టర్ రతన్



నవతెలంగాణ - మదనాపురం

ప్రజలందరూ ఆరోగ్య సమస్యల పట్ల జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ రతన్ కుమార్ అన్నారు.మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ హెల్త్ సబ్ సెంటరులో శుక్రవారం నాడు ప్రజలకు పలు టెస్టులు నిర్వహించి చికిత్సలు చేపట్టారు.ఈ సందర్భంగా మందులను పంపిణీ చేసి ఆయన మాట్లాడారు.ప్రస్తుత వర్షాకాలం వస్తున్న నేపథ్యంలో ఆరోగ్య నియమాలు పాటించాలన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని,నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు.దోమలు వ్యాప్తి చెందకుండా దోమ తెరలను వాడాలన్నారు.సమయానికి పౌష్ఠికమైన ఆహారాన్ని తీసుకుంటూ మందులను వేసుకోవాలని గుర్తు చేశారు.ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక వైద్య సిబ్బందికి తెలియజేసి డాక్టర్ల సలహాలు తీసుకోవాలని వెల్లడించారు.కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు జిలేఖ భేగం,సలీమ,భాగ్య రాణి,శాయది,గ్రామస్తులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..



నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పోతేపల్లి గ్రామ నాయకులు తగుళ్ళ కొండల్, సోమయ్యల ఆధ్వర్యంలో సిరాజ్, అల్లాజీ, జావేద్, షరీఫ్, రమేష్, రియజ్, అరిఫ్, ఆంజనేయులు, అలాజీ, మల్లేష్, శేఖర్, రవి యాదవ్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి మండల నాయకులు చల్లా మధుసూదన్ రెడ్డి, మాజి సర్పంచ్ శేఖర్, మాజి ఉప సర్పంచ్ నిరంజన్, నరసింహాలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, తదితరులు ఉన్నారు.

నర్సరీలు పరిశీలించిన ఎంపీడీవో

వెల్దండ : మండల పరిధిలోని రాచుర్, తిమ్మినోనిపల్లి గ్రామాలలో ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి శుక్రవారం వనం నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో డంపింగ్ యార్డులను, కంపోస్ట్ ఫామ్‌లను పరిశీలించారు. అలాగే మొక్కలకు నీరు పట్టారు. నాటిన మొక్కలను కాపాడుకునేందుకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలం నాటికి మొక్కలని సిద్ధంగా ఉంచి నాఎందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఆయన వెంట ఏపీఓ ఈశ్వర్, ఈసీ దేవేందర్, పంచాయతీ కార్యదర్శి పద్మ ఉన్నారు.



విద్యార్థులు నిర్ణీత సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ - వనపర్తి

జూన్ 9న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష రాయబోయే విద్యార్థులు నిర్ణీత సమయానికి ఒక్క నిమిషం ఆలస్యం వచ్చిన పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోరని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ మేరకు నియమ నిబంధనలతో కూడిన ప్రకటన ఆన్‌లైన్‌లో ఉంచినట్లు తెలిపారు. 9న ఉదయం 10.30త నుండి 1గంట వరకు జరిగే ప్రిలిమినరీ పరీక్షకు విద్యార్థులను ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని, 10గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన అనుమతి ఉండదని తెలిపారు. విద్యార్థులకు ఓఎంఆర్ షీట్ నింపడంలో సరైన అవగాహన లేకపోవడం వల్ల జవాబు పత్రం తిరస్కరణకు గురి అవుతుంటాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ పబ్లిష్ సర్వీస్ కమిషన్ ఈసారి ముందుగానే ఆన్‌లైన్‌లో నమూనా ఓఎంఆర్ షీట్ ను అందుబాటులో ఉంచిందని, దీనితో పాటు హాల్ టికెట్ లో ఉన్న నియమ నిబంధనల కాపీనీ సైతం ఆన్‌లైన్‌లో ఉంచడం జరిగిందన్నారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష రాయబోయే విద్యార్థులు **http://www.tspsc.gov.in** వెబ్ సైట్‌లో వెళ్లి నమూనా ఓఎంఆర్ షీట్‌ను, హాల్ టికెట్ నియమ నిబంధనల కాపీనీ డౌన్‌లోడ్ చేసుకొని సాధన చేసుకోవాలని సూచించారు. ముందుగానే సాధన చేసుకోవడం ద్వారా చివరి నిమిషంలో లేదా కంగారులో పొరపాటు చేసే ప్రమా దం తప్పుతుందని తెలిపారు. మే 23 నుండి ఓఎంఆర్ షీట్ ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చిందని అదే విధంగా జూన్ 1 నుండి అభ్యర్థులు తమ హాల్ టికెట్‌ను వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.



అఖిలపక్ష ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే వర్ధంతి

- కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే వర్ధంతి

నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు గుమ్మడం జయరాములు వర్ధంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జయరాములు సమాధి వద్దకు చేరి శుక్రవారం ఘన నివాళులర్పించారు. వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు కలిసి వనపర్తి పట్టణంలోని మర్రికుంట 9వ వార్డులో మాజీ ఎమ్మెల్యే గుమ్మడం జయరాములు సమాధి వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం చీర్ల విజయ చందర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన మాజీ ఎమ్మెల్యే జయ రాములు వర్ధంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణం అన్నారు. వనపర్తి నియోజకవర్గం కి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని తెలిపారు. వనపర్తి అభివృద్ధికి పాటుపడ్డారని మాజీ ఎమ్మెల్యే జయరాములు ప్రజల నాయకుడని, వనపర్తి అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యాడన్నారు. వనపర్తి ప్రజలు జయరాములును ఎప్పటికీ మరువలేరన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్,



మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, చీర్ల ఆంజనేయులు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, రంజిత్ కుమార్, చుక్క రాజు, మన్నెంకొండ ఆదిత్య, చీర్ల రాములు, చీర్ల అంజి, గుంట రాజు, మేడల రవి, చీర్ల మధు, దస్తగిరి గడ్డపార రవి మేడల కురుమూర్తి మేడల శివ ఆర్ బి రవి సాగర్ నరేష్ సాగర్ ఈశ్వర్ గౌడ్ కార్తీక్ ఉదయ్ వెంకటేష్ సత్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో వనపర్తి మాజీ ఎమ్మెల్యే జయరాములు 39వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అఖిలపక్ష ఐక్యవేదిక, బిసి, బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు మర్రికుంట సమీపంలోని పాలకేంద్రం ముందున్న జయ రాములు



సమాధికి ఆయన కుటుంబ సభ్యులు, పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంఐఎస్ ఫంక్షన్ హాల్‌లో జయరాములు వర్ధంతి సభను, బీసీ సదస్సును ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్త ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, ఇతర నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జయరాములు ఆశయాలతో వారి అడుగుజాడల్లో నడుస్తూ బీసీలకు దామాషా ప్రకారం చట్టసభల్లో గాని, రాబోవు స్థానిక సంస్థల్లో వాటాలు పెంచాలని వక్తలందరూ ముక్తకంఠంతో కోరారు. ఈ కార్యక్రమంలో జయరాములు కుటుంబ సభ్యులతో పాటు జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు, స్వారో రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, హైకోర్టు అడ్వకేట్ ప్రతాప్, లెక్చరర్స్ ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ, టీజెఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, వనపర్తి గద్దర్ రాజారాం, ప్రకాష్, కళాకారులు నాగరాజు, బృంద సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు

- కిందపడిన ట్రాన్స్‌ఫర్మర్,విద్యుత్ స్థంభాలు
- గూడున్న ఉన్న గుడిసెలు రోడ్లపైకి

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని ఆయా గ్రామాలలో శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. కర్వెన గ్రామ తాండాలో వ్యవసాయ బోర్లకు వినియోగించే ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె నుండి పూర్తిగా కిందపడి పోయింది. అదేవిధంగా ట్రాన్స్‌ఫార్మర్ నుండి గ్రామానికి మెయిన్ లైన్ ద్వారా ఉన్న ఏడు విద్యుత్ స్తంభాలు కూడా దాదాపు కుంగిపోయి పడ్డాయి.

వర్షానికి ముందే విద్యుత్ అధికారులు కరెంటు సరఫరా నిలిపివేయడంతో గ్రామస్తు లు ఊపిరి పీల్చుకున్నారు. కరెంటు ఉన్నట్లైతే జరగరాని ప్రమాదం పొంచి ఉండేదని తండా వాసులు వెల్లడించారు. కర్వెన జీపీలో పని చేస్తున్న కార్మికుడి, గిరిజన ప్రజల గుడిసెలు పూర్తిగా పడిపోయి



గాలుల ప్రభావానికి కొట్టుకు పోయాయన్నారు. దుప్పల్లి గ్రామంలో వీచిన అతి భారీ వర్షం, గాలులకు చెట్లు



విరిగిపోవడంతోంపాటు పలు హొటళ్ళు, ఇంటి పై కప్పులు లేచిపోయినట్లు వివరించారు.

జీవనం కోసం గోపన్ పేట స్టేజి దగ్గర హోటల్ ఏర్పాటు చేసుకొని నడిపిస్తున్న ఓ యజమాని దాబా పూర్తిగా పడిపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కురిసిన భారీ వర్షాలు, ఈదురు గాలుల తీవ్రతకు పడిపోయిన ఇండ్ల బాధితులకు న్యాయం చేసి, విద్యుత్ సౌకర్య ఏర్పాటు కల్పించాలని అధికారులను ఆయా గ్రామాల ప్రజలు కోరారు.

జంతు హింసను నివారించండి



- జంతు సంరక్షణ చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలి
- ప్రతి జంతువులకు జీవించే హక్కు ఉంది
- అదనపు కలెక్టర్ సీతారామారావు

నవతెలంగాణ - కందనూలు

కలెక్టరేట్ భవనంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జంతు సంరక్షణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకొని జంతువులను అక్రమంగా తరలించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సీతారామారావు తెలిపారు. గోవధ నిషేధ చట్టం 1977 ప్రకారం ఆవులను తరలించడం పూర్తిగా నిషేధమని, 14 సంవత్సరాలు దాటిన మగ జంతువులు మాత్రమే రవాణా చేయడానికి సంబంధిత పశువుల డాక్టర్ ధ్రువీకరణ అవసరమని తెలిపారు. మార్కెటింగ్ అధికారులు జిల్లాలో జరిగే సంత లలో పశువులను కొని తీసుకుపోయే వారిని రైతులా లేదా వ్యాపారస్తులో గుర్తించి సంబంధిత అధికారులకు తెలుపాలని కోరారు. పోలీస్ శాఖ అధికారులు జిల్లాలో చెక్ పోస్టుల ఏర్పాటు చేయాలని, రవాణాలో ఆవులను, లేగ దూడలను గుర్తిస్తే మున్సిపల్ సిబ్బందికి అప్పజెప్పాలని, పశువులను అక్రమంగా తరలించే వారిపై కేసులు నమోదు చేయాలని కోరారు. రవాణా శాఖ అధికారులు పశువులను తరలించే వాహనాలను జాగ్రత్తగా తనిఖీ చేయాలని, పశువులను తరలించే వాహనాలలో పశువులకు సరిపడా స్థలం ఉందో లేదో గుర్తించాలన్నారు. ప్రత్యేక పర్మిట్ ఉన్న వాహనాలను మాత్రమే అనుమతించాలన్నారు. స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు జంతువుల మీద పక్షుల మీద జాలి దయా, కరుణ చూపే విధంగా కథల రూపంలో అవగాహన కల్పించాలన్నారు. భూమిపై జీవించే హక్కు వాటి కూడా ఉందని తెలిసేలా అవగాహన కార్యక్రమాలు కల్పించాలని విద్యాశాఖ అధికారులను కోరారు. ఈ సమావేశంలో పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి జీవి.రమేష్, డీఎస్పీ శ్రీనివాసులు, డీఈవో గోవిందరాజులు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహేష్, ఎఫ్ఆర్ఓ శరత్ చంద్ర రెడ్డి, వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, నాగర్‌కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

జనుంపల్లి గ్రామంలో సర్పంచి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలి

- కోడేరు మండలంలో ఎస్సీ సర్పంచుల స్థానాలు పెంచాలి
- దళితుల రిజర్వేషన్లపై మంత్రి జూపల్లి కృష్ణారావు జోక్యం చేసుకోవాలి
- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో కోడేరు మండలం జనుంపల్లి గ్రామ పంచాయతీ ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని జనంపల్లి గ్రామ దళితులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఏవో చంద్రశేఖర్‌కు డీపీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ కోడేరు మండలం, జనుంపల్లిపల్లి గ్రామంలో స్వాతంత్రం వచ్చి ఇన్ని రోజులైనా ఆ గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్ సర్పంచిగా ఇప్పటివరకు ఏర్పాట్లు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీసీ జనరల్ మాత్రమే రిజర్వేషన్లు కేటాయించారని, ఎస్సీ రిజర్వేషన్ కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి జనుంపల్లి గ్రామ ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలన్నారు. అదేవిధంగా రిజర్వేషన్ల సర్పంచుల సంఖ్య పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ గ్రామంలో దళితులు 600 మంది జనాభా ఉన్నారని ఇప్పటివరకు గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలు చాలా మంది దళితులకు దరఖాస్తు చేసుకోగా ఇప్పటివరకు రుణాలు ఇవ్వకపోవడం దళితులకు నిరాశ గురవుతున్నారన్నారు గ్రామంలో వీధిలైట్లు సిసి రోడ్లు దళితులకు సుశానవాటిక రెండు ఎకరాలు జీవో నెంబర్ 12:35 ప్రకారం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో దళితవాడలో నీళ్లు లేవు డ్రైనేజీ లేదు వీధి దీపాలు లేవు. చాలా సమస్యలు ఉన్న అధికారులు ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో దళితుల ఓట్ల కోసం వచ్చి ఓట్లు తీసుకున్న తర్వాత బోడి మల్లయ్య అన్నట్టుగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎస్సీ రిజర్వేషన్‌గా కేటాయించాలని ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో పి.శివశంకర్, వరప్రసాద్, పి.ధర్మేంద్ర, జె.శ్రీను, జె.నాగేషయ, ఎం.శ్రీను, పి.నాగ రాజు, తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి వేడుకల్లో ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల పరిధిలోని పెనిమిళ్ళ గ్రామంలోని శుక్రవారం బొడ్రాయి దేవుడి మొదటి వార్షికోత్సవ సందర్భంగా వేడుకలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ, తిప్పర్తి నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ గ్రామంలోని గ్రామ దేవతల పండుగలు నిర్వహించడం ఆనందంగా ఉందని ప్రజలతో ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, యువకులు,



మహిళలు పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌లో మామిడి మేళాలో కొల్లాపూర్ మామిడి ప్రదర్శన

నవతెలంగాణ - కందనూలు

నాగర్‌కర్నూల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ద్వారా న్యూఢిల్లీ అశోక రోడ్డులోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం మామిడి మేళాలో కొల్లాపూర్ మామిడిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఢిల్లీ తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, హైదరాబాద్‌లోని ఉద్యాన శాఖ డైరెక్టరేట్ కార్యాలయం నుండి జాయింట్ డైరెక్టర్ బాబు డిప్యూటీ డైరెక్టర్ విజయ ప్రసాద్ నాగర్‌కర్నూలు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి చక్రపాణి, ఉద్యాన అధికారి కమల దగ్గరుండి ఈ మామిడి మేలను ప్రారంభించారు. ఢిల్లీలో నాగర్‌కర్నూల్ మామిడికి మంచి డిమాండ్, మార్కెటింగ్ అవకాశాలు ఉన్నాయి. ఈ విధంగా చేసుకోవడం ద్వారా ఈ



ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీకి సాధారణ ధర కంటే కొంచెం ఎక్కువ ధర వచ్చి రైతుకు లాభసాటిగా ఉంటుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ డైరెక్టర్లు మామిడి రైతులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

నవ తెలంగాణ-వెల్దండ



మండల పరిధిలోని బైరాపూర్‌లో గత నాలుగు రోజులుగా జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రథోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలోనీ పురవీధుల మీదుగా రథోత్సవాన్ని యువకులు ఉత్సాహంగా లాగారు. రథోత్సవం సందర్భంగా గ్రామంలోనీ మహిళల కోలాటాలు, సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. రథోత్సవ కార్యక్రమానికి గ్రామ భక్తులతో పాటుతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-వెల్దండ



వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన గోవర్ధన్ ఇటీవల మృతి చెందాడు. గోవర్ధన్ కుటుంబానికి తనతోపాటు చదువుకున్న విద్యార్థులు, స్నేహితులు రూ.17,500వేలు, 1 క్వింటాల్ బియ్యం అందజేశారు. అపర సమయంలో తోటి స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన వారిని పలువురు అభినందించారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

మండల పరిధిలోని జిల్లా గ్రామంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన కృష్ణయ్య, జంగయ్య అనే వ్యక్తిని ఇటీవల అనారోగ్యంతో మృతి ఈ విషయం తెలుసుకున్న ఆయన గ్రామానికి వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి రూ.15వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ రాములుఉన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | మే 25, 2024 | www.navatelangana.com

గురుకుల కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ-అచ్చంపేట

మండల పరిధిలోని ఐనోల్ గ్రామంలో గల గిరిజన బాలికల గురుకుల కళాశాలలో ఇంగ్లీష్ మీడియం ఫస్ట్ ఇయర్‌లో చేరెందుకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వాణిసరళ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీలో 34 సీట్లు, బైపీసీలో 13 సీట్లు ఉన్నాయి. పదో తరగతి పాసైన గిరిజన బాలికలు మహబూబ్‌నగర్ మదీనా గురుకుల కళాశాలలో 25న నిర్వహించే స్పాట్ కౌన్సిలింగ్‌కు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజర్ కావాలన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలపై బీఆర్ఎస్ కౌన్సిలర్ భర్త దాడి



నవతెలంగాణ-అచ్చంపేట

కాంగ్రెస్ కార్యకర్తలపై సాయిరాం కాలనీ బీఆర్ఎస్ కౌన్సిలర్ భర్త సుంకరి బాలరాజు ఆయన సోదరుడు సుంకరి లింగంలు కాంగ్రెస్ కార్యకర్తలపై కత్తితో దాడిచేసిన ఘటన పట్టణంలో చోటు చేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం. లోక్ సభ ఎన్నికల్లో ఇదే కాలనీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. పాత సంఘటనను గుర్తుచేసుకొని మాటువేసుకొని ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలు సుంకరి బాలరాజు, సుంకరి లింగం, శనివారం సాయిరాం థియేటర్ ముందు ప్రధాన రోడ్డుపై కాంగ్రెస్ పార్టీకి చెందిన లాలు యాదవ్, ఆంజనేయులు యాదవ్ నిల్చోని ఉన్నారు. గమనించిన బీఆర్ఎస్ నాయకులు వెనకాల నుండి కత్తితో దాడి చేశారని తెలిసింది.ఈ దాడిలో లాలు యాదవ్ తలపై బలమైన గాయమైంది. వీపుపై కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయని యాలయ్యాయన బాధితులు తెలిపారు. వీరిని వెంటనే అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.

రైతులకు డీలర్లు నాణ్యమైన విత్తనాలు అమ్మాలి



నవతెలంగాణ-తెలకపల్లి

రైతులకు డీలర్లు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని నాగర్ కర్నూల్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్.రమేష్ బాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దాసుపల్లిలోని రైతు వేదికలో మండలంలోని విత్తన, ఎరువులు, పురుగుమందుల డీలర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు తప్పనిసరిగా నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అమ్మాలని, నాసిరకం విత్తనాలు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు విధిగా బిల్ అందజేయాలన్నారు. స్టాక్ రిపోర్ట్ తప్పనిసరిగా దుకాణంలో నమోదు చేయాలని, విత్తనాలను ఎక్కువ దొరకి అమ్మ కూడదన్నారు. కాలపరిమితి అయిపోయిన విత్తనాలను అమ్మకూడదనిన్నారు. ఎరువులను తప్పకుండా ఈ-పీ ఓస్ మెషిన్ ద్వారానే అమ్మాలని, తగినన్ని ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ ఎవరైనా నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.సందీప్ రెడ్డి, ఎస్సై నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి బోల్తాపడ్డ ఐచర్ వాహనం



నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణ సమీపంలో గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఐచర్ వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. కల్వకుర్తి నుంచి మహబూబ్‌నగర్ పత్తి దారం లోడుతో వెళ్తున్న వాహనం పట్టణ సమీపంలోని పెట్రోల్ పంపు దాటిన వెంటనే ఎడమవైపు ఉన్న ఇనుప బారికెట్లను ఢీ కొట్టి బోల్తా పడింది. ఆ సమయంలో రోడ్డుపైన ఎవ్వరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వాహనాన్ని నడిపిన డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. ఈ సంఘటనపై కల్వకుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వాహనం అతివేగంగా వచ్చి ఢీ కొట్టడంతో రోడ్డు పక్కన ఉన్న ఇనుప బారీ కేట్లు పూర్తిగా దెబ్బతిన్నాయి.

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

- మాజీ సైనికుడు దుగ్యాని వెంకటయ్య

నవతెలంగాణ-కందనూలు

రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని మాజీ సైనికుడు దుగ్యాని వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు చెల్లించకపోవడంతో పలు ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలేదని ఆరోపించారు. ఫీజు రీయింబర్‌మెంట్‌కు సంబంధించి రూ.6వేల కోట్లు బకాయిలు ఉన్నాయని, గతంలో రూ.2 వేల కోట్లకు టోకెన్లు జారీచేసినా నిధులు విడుదల చేయలేదన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తోన్న రాష్ట్ర ప్రభుత్వం, పేద విద్యార్థులకు మాత్రం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వడం లేదని విమర్శించారు.

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని దేవుని తిరుమల పూర్ గ్రామంలో చేపల వేటకు గ్రామంలోని రావి బావి కుంటలో చేపల కోసం ఓలవేసి వలలో చిక్కుకొని మృతి చెందిన సంఘటన పెద్దకొత్తపల్లి మండలం దేవుని తిరుమలాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై సతీష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దేవుని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన మొరుగాలి బాలస్వామి అనే మత్స్యకారుడు గ్రామంలోని రాయి బావి కుంటాలో చేపలు పట్టడానికి వెళ్లి వలలో చిక్కుకొని మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతురాలి భార్య ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు. మృతుడికి ఒక కుమార్తె ,ఒక కుమారుడు ఉన్నారు.

అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్‌ను సన్న ఒడ్లు, లావు ఒడ్లు అనే తేడా లేకుండా అన్ని రకాల వడ్లకు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల కేంద్రంలో గల సీపీఐ(ఎం) కార్యాలయంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న అకాల వర్షాల వల్ల రైతుల వరి ధాన్యం తడిసిపోయి రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు. అదేవిధంగా వరి కొనుగోలు కేంద్రాలను పెంచి త్వరగా రైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కొల్లాపూర్ మండల కార్యదర్శి బి.శివవర్మ కోడేరు మండల కార్యదర్శి నరసింహ, నాయకులు జల్లాపురం సురేందర్, బత్తిని రాజు పాల్గొన్నారు.

పరిశోధన బృందం ఐదు రోజుల అధ్యయనం పూర్తి

- కలెక్టర్ ఉదయ్ కుమార్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర సెక్రటేరియట్ పరిధిలోని వివిధ శాఖల అసిస్టెంట్ సెక్షన్ అధికారులు జిల్లాలోని 5 గ్రామాల్లో ప్రజల జీవన ఆర్థిక స్థితిగతులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుతనులపై గత ఐదు రోజులుగా అధ్యయనం పూర్తి చేసినట్లు కలెక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, కేంద్ర ప్రభుత్వ శిక్షణ అధికారుల బృందం సభ్యులతో కలెక్టర్ సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే అసిస్టెంట్ సెక్షన్ అధికారులు జిల్లాలోని గత నాలుగు రోజులుగా ఐదు గ్రామాల్లో ఎంపిక చేసిన గ్రామాలను సందర్శించి, గ్రామీణ ఆర్థిక, సామాజిక స్థితిగతులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలను ఈ బృందం సభ్యులు మానవ వనరులు, వౌళిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాల సరళిని పరిశీలించి మండల, గ్రామ స్థాయి అధికారులతో సమావేశమై పలు అంశాలపై అధ్యయనం పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. చందుపట్ల, గన్యాగుల, అల్లాపూర్, బిజినపల్లి, తెల్కపల్లి , గ్రామాలలో వివిధ రకాల ప్రభుత్వ పథకాలు, ప్రజలకు అందుతున్న అంశాలను సభ్యులు కలెక్టర్‌కు వివరించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాలలో సాగునీటి వనరులతో వ్యవసాయం, ఉద్యాన పంటలతో ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపడ్డాయన్నారు. ప్రతి గ్రామంలో విద్య, వైద్యం రవాణా స్థితిగతులు మెరుగుపడ్డాయని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో గ్రామీణ ప్రాంత ప్రజలు ఆర్థికంగా పురోగతి సాధించడానికి తోడ్పాటు అందుతుందన్నారు. గ్రామాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలతో సభ్యులు తమ ఆర్థిక వనరులను అభివృద్ధి చేసుకునేందుకు ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందన్నారు. గ్రామీణ విద్యార్థులకు నూతన విద్యా విధానంలో ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత ఏకరూప దుస్తులు, రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించి డిజిటల్ తరగతుల ద్వారా విద్యను అందించడం విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీల విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. ఉద్యాన పంటల ద్వారా జిల్లాలో రైతులు అధిక లాభాలు పొందేందుకు ఆయిల్ ఫామ్ను సాగు చేయడంతో పాటు మామిడి ఇతర కూరగాయల సాగులను ప్రోత్సహించి ప్రజలు లాభాలు పొందేలా కృషి జరుగుతుందన్నారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల ద్వారా గ్రామీణ ప్రాంత వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరిచేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అంతకుముందు కేంద్ర అధికార బృందం సభ్యులు తమ అధ్యయనంలో పరిశీలించిన అంశాల సందేహాలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వారి సందేహాలను నివృత్తి చేశారు.



కొనుగోలు కేంద్రాన్ని వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి



వరి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు ఇప్పించేలా చూడాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కొల్లాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ అదనపు కలెక్టర్ సీతారామారావుతో కలిసి పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించాలని అధికారులకు ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 202 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యగా 148 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 6212 మంది రైతుల నుండి 36,560 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 3,968 రైతులకు రూ.50కోట్ల 11లక్షలు రైతులకు చెల్లించామని, మిగతా రైతులందరికీ సకాలంలో డబ్బులు చెల్లింపులు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకున్నారన్నారు. అంతకుముందు కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని కలెక్టర్ ఆరా తీశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తూ తుది దశకు చేర్చారన్నారు. ఇదే స్ఫూర్తితో పని చేస్తూ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరపాలని అధికారులకు సూచించారు. తద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం అవుతుందన్నారు. అకాల వర్షాలకు రైతులు కంగారు పడొద్దని ప్రతి రైతు పండించిన ప్రతి దాన్యం చివరి గింజలను కొనుగోలు పూర్తి చేస్తామని, ప్రతి సెంటర్ ధాన్యం చివరి గింజ కొనే వరకు కొనుగోలు చేసే వరకు పనిచేస్తుందన్నారు. లారీలలో లోడ్ చేసి ఎప్పటికప్పుడు నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలన్నారు. మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంటవెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలన్నారు. తద్వారా రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయన్నారు. కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డీఓ నాగరాజ్, తహసిల్దార్, సంబంధిత ధాన్యం కొలుగోలు కేంద్రాల నిర్వహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేద్దాం : ఎమ్మెల్యే

- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ సి.వంశీకృష్ణ
- సమస్యలు పునరావృతం కారాదు
- అధికారులు విధిగా సమావేశానికి రావాలి
- రిజర్వాయర్‌పై మరోసారి సమావేశం నిర్వహిస్తాం



నవతెలంగాణ-బల్మూరు

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అధికారులు ప్రజా ప్రతినిధులు పనిచేద్దామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ సి.వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం బల్మూరు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ వేనేపల్లి అరుణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. గ్రామాలలో ప్రస్తుతం నెలకొన్న తాగునీటి సమస్యను అధికారులను, ప్రజాప్రతినిధులను, ప్రజలను చైతన్యపరిచి అధిగమించేందుకు కృషి చేద్దామన్నారు. ఇంకొన్ని రోజులు మాత్రమే ఇలాంటి చర్యలు చేపట్టినట్లయితే మళ్లీ యధావిధిగా నీటి సమస్యలేని పరిస్థితులు నెలకొంటాయని, అందుకు మనమందరం కృషి చేద్దామన్నారు. నీటిని వృధా చేయకుండా గ్రామాలలో ప్రజలను చైతన్య పరచాలని, ఇందుకు ప్రజల చైతన్యం ఎంతో అవసరమన్నారు. ప్రజలను సామూహికంగా ఒకటి చేసినప్పుడే సమస్యను అర్థం చేసుకుంటారని, తప్పు చేసినోడిదే తప్పు కాదు తప్పును ప్రశ్నించకుండా చూసినోడిది కూడా తప్పే అంటూ ఉదహరించారు. విద్యుత్తు సమస్యపై మాట్లాడుతూ సమస్యలను వివరించారు. విద్యుత్తు అధికారులు సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. విద్య, వైద్యం, సాగునీరు, పరిశ్రమలు నాలుగు అంశాలను ప్రధానంగా నెరవేర్చేందుకు కృషి చేస్తున్నానని, అందుకు అందరూ సహకరించాలని కోరారు. దీంతో నియోజకవర్గ మండలాలు ఎంతో అభివృద్ధి చెందేల ప్రయత్నిస్తున్నానన్నారు. విద్యార్థులకు యూనిఫామ్ డ్రెస్సులు సకాలంలో పాఠశాలల్లో అందేలా చర్యలు తీసుకోవాలని ఐకేపీ సిబ్బందిని ఆదేశించారు. డ్రెస్ కోడ్ యూనిఫామ్‌తో పాటు పాఠ్య పుస్తకాలను కూడా ప్రారంభంలోనే విద్యార్థులకు అందించినట్లు ప్రభుత్వం ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు సక్రమంగా అమలు జరపాలని పని ప్రదేశంలో నిబంధనల ప్రకారం అన్ని చర్యలు తీసుకోవాలని 20 శాతం అదనంగా చెల్లించేందుకు ఉపాధి సిబ్బంది ప్రయత్నించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతుల నుంచి సకాలంలో విత్తనాలు కొని వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. అదేవిధంగా పీఏసీఎస్ ద్వారా, ఐకేపీ ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసే చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై సమావేశంలో చర్చించిన విధంగా ఎప్పటికప్పుడు పరిష్కారం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ప్రస్తుత సమావేశంతో పోల్చుకొని సమస్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రస్తుత సమావేశంలో అధికారులపై వచ్చిన ఆరోపణలేమైనా ఉంటే మళ్లీ పునరావృతం కాకుండా అధికారులు ప్రజాప్రతినిధులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు పై స్థాయి అధికారులు విధిగా సమావేశానికి రావాలన్నారు. అధికారులు సమావేశానికి రావడంతోనే గ్రామాలలో ప్రజల సమస్యలు తెలుసుకోగలుగుతారన్నారు. మూడు నెలలకు ఓసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు ప్రజాప్రతినిధులు వచ్చినట్లయితే సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని గ్రామాల అభివృద్ధికి పాటుపడిన వారం అవుతామన్నారు. బల్మూరు సమీపాన నిర్మించనున్న ఉమామహేశ్వర రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణం పట్ల చుట్టుపక్కల పరిసర ప్రాంత రైతులతో ఈ నెల 27న అచ్చంపేట ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. రిజర్వాయర్ పట్ల రైతులు అపోహలు చంద్రదని గతంలో రూపొందించిన విధంగా కాకుండా రైతులందరూ తమ అభిప్రాయాలను తెలిపి రిజర్వాయర్ నిర్మాణానికి సూచనలు సలహాలు ఇవ్వాలని ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. మండల సర్వసభ్య సమావేశానికి శాఖల అధికారులు, ఎంపీటీసీలు, తహసిల్దార్ సైలేంద్ర కుమార్, ఎంపీడీవో భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



బ్యాట్‌తో అదరగొట్టిన ఎమ్మెల్యే కసిరెడ్డి

నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణంలో శుక్రవారం ప్రారంభమైన ప్రీమియర్ క్రికెట్ సీజన్ 3 పోటీలను స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కొద్దిసేపు బ్యాటింగ్ చేశారు. ప్రతి బాల్‌ను చితకబాదాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో యువత క్రీడల వైపు ముగ్గు చూపడం మంచి పరిణామన్నారు. ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన కోరారు. క్రికెట్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు మొదటి బహుమతి సాధించేందుకు పోటీ పడాలన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్, జెడ్పి వైస్ చైర్మన్ బాలాజీసింగ్, మున్సిపల్ చైర్మన్ సత్యం, నాయకులు శానవాజ్ ఖాన్, రామస్వామి, బాలు పడకండి వెంకటేష్ ఉన్నారు.

జూన్ 8న జాతీయ లోక్ అదాలత్

- సీనియర్ సివిల్ జెడ్ సబిత



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జూన్ 8న జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా తక్షణమే చర్యలు ప్రారంభించాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా సమితి కార్యదర్శి సబిత అన్నారు. లోక్ అదాలత్ విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టులో శుక్రవారం ఆమె ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 8న నాగర్‌కర్నూలు జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించినట్లు తెలిపారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులను గుర్తించి కక్షిదారులకు నోటీసులు పంపాలని మెజిస్ట్రేట్లను ఆదేశించారు. చెల్లని చెక్కుల కేసులు, భార్యాభర్తల మధ్య తగాదాలు వంటి కేసులు పరిష్కారం అవుతాయని, వాటిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. కక్షిదారులకు జాతీయ లోక్ అదాలత్ ప్రయోజనాలను వివరించి వారిని రాజీ దిశగా ప్రోత్సహించాలని ఆమె సూచించారు. సివిల్ కేసులు ముఖ్యంగా రుణ వసూలు కేసులలో సులభ వాయిదాల రూపంలో కూడా అప్పు చెల్లించేలా రాజీ పడవచ్చని, ఈ కేసులో లోక్ అదాలత్ ఇచ్చే అవార్డును చట్ట ప్రకారం అమలు చేయవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని వివిధ రకాల కేసులలో ఇబ్బందులు పడుతున్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో రెండోవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనిధి, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాధాకృష్ణ, కార్యదర్శి పర్వత్ రెడ్డి ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

మల్లేష్ హత్యకు రాజకీయంతో సంబంధం లేదు : ఎస్పీ



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం గంట్రావుపల్లి గ్రామ శివారులో గత ఏడాది డిసెంబర్ 29న రాత్రి 8.15గంటల సమయంలో చిక్కేపల్లి మల్లేష ను అదే గ్రామానికి చెందిన చిక్కేపల్లి నరేష్ తన బామ్మర్ది ఆడేం గిరి అలియాస్ గురువయ్యలు భూ తగాదా విషయంలో ఇద్దరు కలిసి చంపారని అనుమానంతో భార్య నిర్మల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఆ ఫిర్యాదుపైన పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం: 203/2023, అండర్ సెక్షన్ 302, ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ నమోదు చేసి దర్యాప్తు చేయబడిందని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రాఘునాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దర్యాప్తులో చిక్కేపల్లి మల్లేష్, చిక్కేపల్లి నరేష్‌ల మధ్య సర్వే నెం.499లో ఒక్క ఎకరం భూమి విషయంలో తగాదాలు, పాత కక్షలు ఉన్నందున మనసులో పెట్టుకొని చిక్కేపల్లి మల్లేషను చిక్కేపల్లి నరేష్ తన బామ్మర్ది గురువయ్యలు జే.మల్లయ్య సహాయంతో హత్య చేసినట్లు దర్యాప్తులో రుజువైంది. హత్య చేసిన నేరస్థులను గత ఏడాది డిసెంబర్ 31న అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. 2024 మార్చి 27న అంతిమ రిపోర్టును కోర్టుకు సమర్పించామన్నారు. చిక్కేపల్లి మల్లేష్ హత్య కేవలం భూతగాదాలు పాతకక్షల వలనే జరిగిందని తేలిందన్నారు. ఈ హత్య విషయంలో ఎలాంటి రాజకీయ కోణం లేదని తెలిపారు. మే 23, 2024 రోజున కొంతమంది రాజకీయ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించి చిక్కేపల్లి మల్లేష్ హత్య కూడా రాజకీయ కోణంలో జరిగిందని చెప్పారు. వాస్తవానికి చిక్కేపల్లి మల్లేష్, పాలిభాగస్తుడైన చిక్కేపల్లి నరేష్‌కు మధ్య పాత కక్షలు, భుతాగాదాలు ఉండడంతో జరిగిందని ఇంతకుముందే చెప్పారు. ఈ హత్య జరిగిన విషయంలో ఎటువంటి రాజకీయ సంబంధం లేదని ఎస్పీ తెలిపారు.

గాలి వాన బీభత్సం

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలంలోని రాయిచెడు, తాడూర్, పిరాట్వానీపల్లి గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. విపరీతమైన గాలి దుమ్ము ధాటికి భారీ చెట్లు కూలి ఇళ్లపైనున్న రేకులు లేచి కరెంట్ స్తంభంపై దర్శనం ఇచ్చాయి.పొలం నుండి ఇంటికి వస్తున్న రైతు చింతకుంట్ల తిమ్మయ్య అనే రైతు ఓ చెట్టును పట్టుకొని నిల్చోగా అది కొట్టుకుపోయాయి పొర్లు కుంటూ కొద్దీ దూరం వెళ్లినట్లు తెలిపారు. పొలాల్లో మేస్తున్న బర్రెలు కూడా గాలి ధాటికి కొద్దీ దూరం కొట్టుకుపోయినట్లు రైతులు తెలిపారు.ఇంత పెద్ద ఎత్తున గాలి దుమారం పెద్ద ఎత్తున రావడం ఇదే మొదటి సారి అని రైతులు భయభ్రాంతులకు గురైనట్లు తెలిపారు. కరెంట్ అంతరాయం ఏర్పడినట్లు తెలిపారు.







బాధిత కుటుంబానికి నవతెలంగాణ సంస్థ సభ్యుల పరామార్శ



నవతెలంగాణ-వంగూరు

మండలంలోని సర్వారెడ్డిపల్లి తండాకు చెందిన యాడ్స్ ఇన్‌ఛార్జి లక్పత్ నాయక్ తండ్రి శివ(55) మృతి చెందారు. విషయం తెలిసిన నవ తెలంగాణ సంస్థ ఆదేశాల మేరకు ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి పరిపూర్ణం శుక్రవారం మండలంలోని సర్వారెడ్డిపల్లి తండాలో అంత్యక్రియలు జరుగుతుండగా అక్కడికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. అదేవిధంగా పార్టీ, రైతు సంఘం, కేవీపీఎస్ తరపున పరుశరాములు, చిలుక బాల్‌రెడ్డి, ఆంజనేయులు, శివరాములు, బాలస్వామి, ప్రవీణ్ ఆయన మృత దేహనికి పూలమాలవేసి సంతాపం తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట-గద్వాల
శనివారం | మే 25, 2024 | www.navatelangana.com

మౌలిక వసతుల కల్పనలో వేగం పెంచాలి

• నారాయణ పేట అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్



కోస్గి : మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న మౌలిక వసతుల నిర్మాణ పనులను వేగంగా చేపట్టాలని నారాయణపేట అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ ప్రభుత్వ ఉన్నత ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను నాణ్యత తో చేయించాలని, ఇంకా ఏమైనా మిగిలిన పనులు చేయాల్సి ఉంటే వెంటనే ఎస్టిమేట్ చేసి ప్రారంభించాలని ఆదేశించారు. మరుగుదొడ్ల మరమ్మతు పనులు, ఎలక్ట్రిసిటీ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. అనంతరం కోస్గి మున్సిపాలిటీ లో పారిశుధ్య సేవలపై మున్సిపాలిటీ అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కోస్గి మున్సిపల్ కమీషనర్ శశిధర్, పి ఆర్ ఎ ఈ, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన కలెక్టర్

నవ తెలంగాణ - నారాయణపేట



నారాయణపేట మండలంలోని కోటకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన కే.శివ ఇటీవలే విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాలలో 9.8 జీపీఏ సాధించి ఆ పాఠశాల టాపర్ గా నిలిచాడు. శుక్రవారం విద్యార్థి శివ తన తండ్రి సుధాకర్ తో కలిసి జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థి శివ ను శాలువాతో సన్మానించి అభినందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి శివ పదో తరగతి ఫలితాల్లో మంచి జీపీఏ సాధించడం గర్వ కారణం అని అన్నారు. భవిష్యత్‌లో ఇదే పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ విద్యార్థి శివ కు సూచించారు.

నాసిరకం పత్తి విత్తనాల పట్టివేత

నవ తెలంగాణ - ఊట్కూర్

టాస్క్ ఫోర్స్, ఉట్కూర్ పోలీసుల దాడులలో 13.7 కిలోల నాసిరకం పత్తి విత్తనాలు పట్టుకున్న సంఘటన మండలంలోని నిల్ గుర్తి గ్రామంలో చోటుచేసుకుంది. ఊట్కూర్ ఎస్సై శ్రీనివాసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నిడుగుర్తి గ్రామంలో టాస్క్ ఫోర్స్, ఉట్కూర్ పోలీసులు పక్క సమాచారంతో దాడులు నిర్వహించి భీమప్ప కు చెందిన ఇంట్లో అక్రమంగా 13.7 కిలోల నకిలీ పత్తి విత్తనాలు నిల్వ ఉంచి రైతులకు అమ్ముతున్నాడన్న సమాచారంతో పోలీసులు నాసిరకం పత్తి విత్తనాలను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ఏవో గణేష్ రెడ్డి పంచనామా అనంతరం నిడుగుర్తి భీమప్పపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

ఇద్దరికీ రిమాండ్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల పట్టణంలో వేర్వేరు ఘటనలలో దొంగతనం చేసిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. గద్వాల పట్టణంలో గత నెల 24/04/2024 న ఆంధ్రప్రదేశ్ లోని చీరాల గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు కారులో వచ్చి గద్వాల పట్టణంలోని విఘ్నేశ్వర హ్యాండ్లూమ్ చీరల షాప్‌లో ఏడు చీరలు దొంగిలించిన వ్యక్తులలో ఒకరూ దేవర శివ అనే వ్యక్తిని రిమాండ్ కు తరలించారు.గద్వాల పట్టణంలోని లేడీస్ కార్నర్ షాపు కౌంటర్లో రూ.20,000 రూ" దొంగతనం చేసిన మేకల వెంకటేష్ గద్వాల నివాసి వ్యక్తిని రిమాండ్‌కు తరలించారు.

ఆవుకు అంత్యక్రియలు

నవ తెలంగాణ - నర్వ

మనిషి ప్రేమకు ఎల్లలుండవు.అది అయినవారి మీదైనా,పశువుల మీదైనా. ఎంతగా ప్రేమిస్తారో, దూరమైతే అంతగా విలవిల్లాడిపోతారు. రైతైతే తనను పోషిస్తున్న పశువులపై మరింత ప్రేమను పెంచుకు ంటాడు. తాను కంటికి రెప్పలా చూసుకుంటున్న గోవు మృతి చెందటంతో ఓ రైతు కుటుంబం విలవిలలాడిపోయింది. నర్వ మండలంలోని రాయి కోడ్ గ్రామానికి చెందిన గ్రామస్తులు వారి కోరిక మేరకు.. దేవుడి పేరు పైన ఓ ఆవును వదిలి పెంచుతూ పూజించే వారు. గత 20 రోజుల క్రితం కాలు విరగడంతో అనారోగ్యంతో లేవలేని స్థితిలో ఉన్నది. గ్రామస్తులు ఆవుకు వైద్యాన్ని చేయించినా ఫలితం దక్కలేదు. చివరకు శుక్రవారం ఆవు మరణించింది.ఆవు మరణించడం తో గ్రామస్తులు అందరూ కన్నీంటిపర్యంతమయ్యారు. ఆవును భాజా భజంత్రీలతో గ్రామంలో ఊరేగించారు. అనంతరం ఆవుకు ప్రత్యేక పూజలు చేసి గ్రామస్తులు శాస్త్రోక్తంగా అంత్యక్రియలు చేశారు.

పీఎస్ సునంద మల్టీ స్పెషాలిటీ ..

ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని యాదగిరి రోడ్డులో నూతనంగా నిర్మించిన పీఎస్ సునంద మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నూతన భవనాన్ని నారాయణపేట శాసనసభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అన్ని వార్డులు, ఆపరేషన్ థియేటర్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. అన్ని హంగులతో నారాయణ పేట పట్టణంలో ఆస్పత్రిని నిర్మించడం చాలా సంతోషమని అన్నారు. అంతకుముందు ఎమ్మెల్యేను డాక్టర్ ప్రసాద్ శెట్టి, దీపిక శెట్టి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరు కిలోల కణతి తొలగింపు

నవ తెలంగాణ - నారాయణపేట

పట్టణంలోని గీత ఆసుపత్రిలో నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామనికి చెందిన జయమ్మ (60)సంవత్సరాల మహిళ గత కొన్ని సంవత్సరాల నుంచి భరించలేని కడుపు నొప్పితో బాధ పడుతు పలు ఆసుపత్రులను తిరిగి విసిగి చెంది చివరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని గీత ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ విశ్వనాథ్ ను సంప్రదించారు. డాక్టర్ అన్ని పరీక్షలు నిర్వహించిన తర్వాత కడుపులో కంతి ఉందని వెంటనే ఆపరేషన్ చేయాలని తెలపడంతో కుటుంబ సభ్యులు ఒప్పుకున్నారు. డాక్టర్ విశ్వనాథ్ వెంటనే అరుదైన ఆపరేషన్ చేసి జయమ్మ కడుపులో ఉన్న 6 కిలోల కణితిని తొలిగించారు. పేసెంట్ జయమ్మ వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పలువురు వైద్యులు డాక్టర్ విశ్వనాథ్ కు కృతజ్ఞతలు తెలిపి అభిందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గీత, స్పందన, భరత్ ద్వాజ్, థౌసిప్ కార్తీక్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై విత్తనాలు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అయిజ మండల రైతులకు తెలియజేయునది ఏమనగా వానాకాలం 2024-25 గాను పచ్చిరొట్ట పంట అయిన జీలుగా విత్తనాలు 60శాతం సబ్సిడీతో 166 సంచులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. తేదీ 25/05/2024 నుంచి పీఏసీఎస్‌లో పంపిణీ చేయబడుతుంది. రైతులకు 30 కేజీలకు మొత్తం ధర రూ.2790 సబ్సిడీ ధర రూ.1674 రైతులు చెల్లించవలసిన ధర రూ.1116 కావాల్సిన రైతులు తమ పొలం పాసు పుస్తకం, ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని కోరారు.

సాగు భూములకు పట్టాలివ్వాలి

• తె .వ్య . కా సంఘం

నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండల పరిధిలోని ఎక్లాస్ పూర్ గ్రామ శివారులో ఎస్సీ, బీసీలు గత కొన్ని సంవత్సరాల నుండి 86 ఎకరాలలో ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్నా విషయాన్ని తెలుసుకొని శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పరిశీలించారు. సాగు చేసుకుంటున్నా భూములకు పట్టాలు ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఉడుమల గిద్ద గోపాల్, ఎన్పిఆర్డి జిల్లా కార్యదర్శి కాశప్ప, రైతులు తిమ్మప్ప, కృష్ణ ,నర్సింలు, రమేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి

• జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఈ సీజన్ లో రైతులకు విత్తన డీలర్లు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్ డీలర్లను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో విత్తన డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులకు విత్తన రసీదు, విత్తన రిజిస్ట్రేషన్ కచ్చితంగా ఇవ్వాల న్నారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ నుంచి పంపిన పట్టికను బోర్డుపై ఉంచాలన్నారు. రోజు వారి అప్డేట్ డీలర్లు బోర్డుపై ఉంచాలని సూచి ంచారు. విత్తన కొనుగోళ్లపై రైతులకు గ్రామపంచాయతీ పరిధిలో సలహాలు, సూచనలు అందించాలని సూచించారు. జిల్లా, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

పాలిసెట్ కు 1445 హాజరు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పాలిసెట్కు 1589 మంది విద్యార్థులకు 1455 మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా కోఆర్డినేటర్ రామ్మోహన్ తెలిపారు ఇందులో 600 51 మంది బాలికలు 84 మంది బాలురు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ఆయన తెలిపారు.

ఈదురుగాలుల వర్షం


ధరూర్‌లో..

నవ తెలంగాణ - నర్వ

బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో నారాయణపేట జిల్లావ్యాప్తంగా భారీ వర్షం కురిసింది.శుక్రవారం నర్వ మండల కేంద్రం తో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో భారీ వర్షం పడింది.సాయంత్రం 4 గంటల తర్వాత వాతావరణం చల్లబడింది. విపరీతమైన ఈదురు గాలులతో పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి జనజీవనం పూర్తిగా స్తంభించి పోయింది.గ్రామాల్లో ప్రజలు ఇంటి నుంచి బయటకు రాలేని వాతావరణం నెలకొంది. వర్షంతో మరోసారి సాగు పనులకు అంతరాయం కలిగింది.శుక్రవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి ప్రధాన వీధులు జలమయమయ్యాయి.దీంతో ఆయా ప్రదేశాల్లో పాదచారులు,ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు.

మండలంలో..

భారీ వృక్షం నేలకొరిగిన సంఘటన నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని రాయి కోడ్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే..నర్వ మండల పరిధిలోని రాయి కోడ్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో రాయి కోడ్ నుంచి నర్వ కు వెళ్ళే ప్రధాన రహదారి ప్రక్కన జీ అంజి పొలంలో గల చింత చెట్టు ఎన్నో ఏళ్ల నాటి భారీ వృక్షం నేలకొరిగి రోడ్డు పక్కన పడింది. ఆ సమయం లో రోడ్డుపై కూడా ఎవరూ వాహన చోదకులు లేరు. వృక్షం రోడ్డుపైన పడకుండా పొలంలోనే పడింది. చెట్టు నేలకొరిగిన సమయంలో చెట్టుకింద ఎవరూ లేకపోవడం తో పెను ప్రమాదం తప్పింది.


నర్వలో..


నర్వలో..

ధరూర్‌లో జోరు వాన..

ఈదురు గాలులకు విరిగిన విద్యుత్ స్తంభం

ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండలంలోని శుక్రవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఈదురుగాలులతో భారీ వర్షాలు కురిసింది. అదే తరుణంలో ఈదురు గాలులకు కోతలగిద్ద స్టేజి దగ్గర కరెంటు స్తంభాలు విరిగి గ్రామంలో కరెంటు అంతరాయం ఏర్పడి ప్రజల తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ గ్రామాలలో వర్షాలు కురవడంతో ఒకపక్క ఆనందం ఒకపక్క దుఃఖాన్ని అవలంబించుకోలేక రైతులు సతమతమవుతూ ఉన్నారు.

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టవలసిన కనీస మౌలిక వసతులకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలోని సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులపై సంబంధిత అధికారులతో మండలాల వారిగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చేపట్టవలసిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. వారం రోజులలో అన్ని పాఠశాలల్లో కనీసం 50 శాంతం పనులుపూర్తి కావాలన్నారు. చేపట్టే పనులకు నిధుల కొరత లేదని, చేపడుతున్న పనులన్నీ నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. పాఠశాలలు పున ప్రారంభం అయ్యేలోగా పనులన్నీ పూర్తి కావాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిం చాలని సూచించారు. పనులలో నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు : ఎస్పీ

నవ తెలంగాణ - నారాయణపేట

నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. జిల్లాలో నకిలీ విత్తనాలు అమ్మిన క్రయ, విక్రయాల పై అనుమతి లేని నాసిరకం పురుగుల మందులను అమ్ముతూ రైతులను మోసం చేస్తే అట్టి వారిపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల రైతులు మోసపోకు%శీ%డ అప్రమత్తంగా ఉండాలని ఎస్పి యోగేష్ గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరుగాలం కష్టపడి వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తూ ఉండే రైతులకు ఎవరైన నకిలీ విత్తనాలను, నాసిరకం ఎరువులను అమ్మి మోసం చేస్తే అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలను అమ్మే వారిపై పూర్తిస్థాయి నిఘా ఉంచి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించాలని పోలీసు అధికా రులకు ఎస్పీ ఆదేశాలు ఇచ్చారు. పోలీసులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా సీడ్స్ షాప్స్, మిల్లులు, ఫర్టిలైజర్ షాప్స్ లలో తనిఖీలు చేపట్టాలని ఎస్పీ తెలిపారు. ఎవరైనా నకిలీ విత్తనాలను వాహనాలలో ట్రాన్స్ పోర్ట్ చేసినట్లు అయితే అట్టి వాహనం ను సీజ్ చేయడం తో పాటు యజమాని పై పిడీ యాక్ట్ కేసు నమోదు చేయడం జరుగుతుందని, కావున ట్రాన్స్పోర్ట్ వాహన యజమానులు గమనించాలని కోరారు. వ్యాపారులు రైతులకు విత్తనాలు విక్రయించే సమయంలో అన్ని వివరాలతో కూడిన రసీదులు తప్పకుండా ఇవ్వాలని అత్యాశకు పోయి నకిలీ విత్తనాలు విక్రయించి జైలుపాలు కాకూడదని ఎస్పీ తెలిపారు. జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో నిరంతరంగా ఆకస్మిక తనిఖీలు చేపడతామని నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు. రైతులు కూడా విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, తక్కువ ధరకు వస్తున్నాయని అత్యాసకు పోయి నకిలీ విత్తనాలు కొనవద్దు, లైసెన్సు కలిగిన వ్యాపారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి రసీదులు తప్పకుండా తీసుకోవాలని, ఆ తర్వాత రశీదులను పంట అమ్ముకునే వరకు భద్రపరుచుకోవాలి అని అన్నారు. జిల్లా లో ఎవరైనా నకిలీ విత్తనాలను అమ్మిన, సరఫరా చేసిన,



లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, నకిలీ విత్తనాలు అమ్మే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు అని అలాంటి వారి పై చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరిం చడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని అవసరమైతే పి.డి యాక్ట్ నమోదు చేయడానికి వెనుకాడబోము అని ఎస్పీ తెలిపారు.

ఆర్మీ ,అగ్ని వీర్ లలో చేరే వారికి ఉచిత శిక్షణ

నవ తెలంగాణ - నారాయణపేట



నారాయణపేట జిల్లాలో ఆర్మీ మరియు ఎస్ఎస్ జిడి కి సంబంధించిన నిరుద్యోగ యువతీ యువకులకు వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలో ఉచిత శిక్షణ అందిస్తున్నారు. అందులో భాగంగా 2024 నోటిఫికేషన్ రావడంతో ఆర్మీ అగ్నివీర్ మరియు పారామిలటరీ ఉద్యోగాలలో చేరే యువత కు ఈ సంవత్సరం జనవరి నుండి నాలుగు నెలల పాటు ఉచిత మెటీరియల్స్ ఇస్తూ థియరీ క్లాసెస్ నిర్వహించడం జరుగుతుందని ఈ విద్యార్థులకు త్వరలో ఫిజికల్ టెస్టు లు ఉండడం చేత ఈనెల మొదటి వారంలో వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత ఫిజికల్ శిక్షణ ను ప్రారం భించారు. వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు ఉచిత హాస్టల్ మరియు భోజన వసతి అంది స్తున్నారని అకాడమీ డైరెక్టర్ ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణతో పాటు సామాజిక అవగాహన కలిగి ఉండాలని నారాయణపేట జిల్లా ఫైర్ స్టేషన్ అధికారులతో ఫైర్ ఫైటింగ్ కి సంబంధించి అవగాహన క్లాసులు నిర్వహించారు. విద్యార్థులకు మంటలు అంటుకున్నప్పుడు వాటిని ఎలా నివారించాలి, తమను తాము మరియు తోటి వారిని ఎలా రక్షించాలని ఫైర్ అధికారులు వివరించారు.

శాలి పైల్వాన్ దర్గా ఉర్సును విజయవంతం చేయాలి : ఆర్డీఓ



అలంపూర్ : ఈనెల 30న అలంపూర్ పట్టణంలో నిర్వహించనున్న శాలి పైల్వాన్ దర్గా ఉరుసు ను విజయవంతం చేయాలని ఆర్డీవో రామ్ చందర్ కోరారు. శుక్రవారం అలంపూర్ తహసీల్దార్ కార్యాల యంలో, మైనారిటీ పెద్దలతో సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఈనెల 30తారీకు గురువారం రాత్రి గంధం కార్యక్ర మం నిర్వహించబడుతుందని, 31న శుక్రవారం చిన్న కిస్తీలు, జూన్ 1న శనివారం పెద్ద కిస్తీలు నిర్వహిం చబడతాయని, 2న మహిళ ల కిస్తీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉర్సు కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు అవసర మయ్యే రవాణా, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, వైద్య సదుపాయం వంటి ఏర్పాట్లను చేయాలని, ఇందుకు పట్టణ పెద్దలు సహకరించాలని సూచి ంచారు. తహసీల్దార్ మంజుల, నాయబ్ తహసీ ల్దార్, మున్సిపల్ కమిషనర్ సరస్వతి, ఎస్ఐ నాగరాజు, ఆర్టీసీ, వైద్యం, ఆర్డబ్ల్యూఎస్, రోడ్లు, భవనం, శాఖల అధికారులు, మైనారిటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిందితుడికి జైలు శిక్ష

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



దాడి చేసి గాయపరచిన కేసులో నిందితుడికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పును గద్వాల్ ఫస్ట్ అదనపు జేఎఫ్‌సీఎం కోర్టు జడ్జీ ఉదయ్ నాయక్ వెల్లడించారు. ఇరు కుటుంబాల కు చెందిన పోలాల మధ్య ఉన్న గేట్ల ను తొలగించడమే కాకుండా, అడ్డు వచ్చిన వారిపై అకారణంగా దాడి చేసి గాయ పరిచిన కేసులో ఏ.1 నింది తుడికి రెండు సంవత్సరాల జైలు, రూ.1000 జరిమానా విధిస్తూ ఫస్ట్ అడిషనల్ జేఎంఎఫ్‌సీ కోర్టు జడ్జీ గద్వాల్, ప్రిన్సిపల్ జేఎఫ్‌సీఎం గద్వాల్ కోర్టు ఇంచార్జి జడ్జీ డి. ఉదయ్ నాయక్ శుక్రవారం తీర్పును వెల్లడించారు.

కేసు వివరాలు..

మల్దకల్ మండలము చిప్పదొడ్డికి చెందిన వడ్డే రాముడు తేది 18.09.2016 నాడు తన సోదరులు, తండ్రి తో కలిసి పొలంలో పనులు చేసుకుంటుండగా ప్రక్క పొలం వారు అయిన కుమ్మరి ఆంజనేయులు, చిన్న మాదన్న, పెద్ద గోవిందు,హన్మంతులు వచ్చి ఇరు పొలాల మధ్యల ఉన్న పొలం గేట్టును పారతో తొలగిస్తుండగా అది గమనించిన వడ్డే రాముడు, తన తండ్రి,సోదరులు అక్కడకు వచ్చి పొలం గెట్టును ఎందుకు తొలగిస్తున్నారు అని అడుగుతుండగా %శూ%1 కుమ్మరి ఆంజనేయులు రాయి తో ఫిర్యాదు పై కొట్టగా రక్త గాయం అయినది అని, మిగత వారు తమ తండ్రిని,సోదరులను చేతులతో కొట్టి కాళ్ళతో తన్నినారు అని కావున అట్టి వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని తేది 19.09.2016నాడు మల్దకల్ పోలీస్ స్టేషన్ కు వచ్చి పిర్యాదు చేయగా మల్దకల్ పోలీస్ లు పై వ్యక్తుల పై క్రైం నం 96/2016 %బ/o 323,324 తీ/ష34ఱజూ౩% గా కేసు నమోదు చేశారు. అనంతరం జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన పోలీస్ అధికారులు దాడి చేసినది వాస్తవమే అని గుర్తించి కారకుల పై కేసు నమోదు చేసి తదుపరి విచారణ పూర్తి చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశానుసారం కోర్టులో కేసు ట్రయల్ సమయంలో డీ ఎస్పీ సత్యనారాయణ సూచనలతో , గద్వాల్ సీ. ఐ బీమ్ కుమార్ పర్యవేక్షణలో మల్దకల్ ఎస్ఐ కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా సాక్షులను మోటివేట్ చేయడం జరిగింది. శుక్రవారం గౌరవ ఫస్ట్ అడిషనల్ జేఎంఎఫ్‌సీ కోర్టు జడ్జీ గద్వాల్, ప్రిన్సిపాల్ జేఎంఎఫ్‌సీ కోర్టు గద్వాల్ ఇన్‌చార్జీ జడ్జీ డీ. ఉదయ్ నాయక్ ఇరువురి వాదనలు విన్నా తరవాత ఏ-1 పై నేరం ఋజువు కావడం తో ఏ-1 నిందితుడు కుమ్మరి ఆంజనేయులు తండ్రీ పెద్ద రాముడు, వయసు - 21 సం , నివాసం చిప్ప దొడ్డి కు రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. నేరస్థుడికి జైలు శిక్ష పడడానికి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ భవానీ, కోర్టు కానిస్టేబుల్ లు రామ్ దాస్, స్వామి రాజు లు సహకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కేసు ఇన్వెస్టిగేషన్ అధికారులు అయిన అప్పటి ఏ.ఎస్సై కేశవ రావు, ఎస్సై లు నవీన్ సింగ్, ప్రస్తుత ఎస్సై సురేష్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ భవానీని, కోర్టు అధికారులు రామ్ దాస్, స్వామీ రాజులను ఎస్పీ అభినందించారు.

మతతత్వ రంగు అంటించొద్దు : ఎస్పీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



గట్టు మండలం గొర్లఖాన్ దొడ్డి గ్రామం లో విగ్రహం ఏర్పాటు స్థలం వివాదంకు సంబంధించి ఆ స్థలం ఎవరిది అనేది ప్రభుత్వ అధికారులు అతి త్వరలో నిర్ణయించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, ఈ వివాదాన్ని కి ఎవరు కూడా మతతత్వ రంగు అంటించవద్దనీ ఎస్పీ రితిరాజ్ అన్నారు. గట్టు మండలం గోర్లఖాన్ దొడ్డి గ్రామంలో భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్ఠ స్థల వివాదానికి సంబంధించి రెవెన్యూ అధికారులు ఆ స్థలం ఎవరిది అనేది గుర్తించే పనిలో ఉన్నారని, అతి త్వరలో ఆ స్థలం ఎవరిది అనేది గుర్తించడం జరుగుతుందని, అనంతరం వివాదానికి కారకులైన వారి పై పోలీస్ శాఖ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ రితిరాజ్ తెలిపారు. ఇప్పటికే ఆ వివాదాస్పద స్థలం భూ యజమానులను గుర్తించే పనిలో రెవెన్యూ శాఖ పూర్తి కసరత్తు చేస్తుందని, ఆ స్థలం యాజమాన్యానికి సంబంధించి రెవెన్యూశాఖ నిర్ణయం రాగానే వివాదానికి కారకులైన వారి పై పోలీస్ శాఖ చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అప్పటివరకు అన్ని వర్గాల ప్రజలు శాంతి యుతంగా ఉండాలని ,ఈ సమస్యను ఎవరు కూడా మతతత్వ రంగులోకి మార్చవద్దని, అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ యంత్రాంగాన్ని విశ్వసిం చాలని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలగే ఈ వివాదాన్ని మతాల మధ్య గొడవ గా సృష్టించి ప్రజలను రెచ్చగొట్టే వారి పైన, సోషల్ మీడియా లో పోస్టులు పెట్టే వారి పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సోషల్ మీడియా పై ఇప్పటికే పోలీస్ శాఖ నిఘా పెట్టడం జరిగిందనీ ఎస్పీ తెలిపారు .

ఐదో తేదీ నాటికల్లా పాఠశాలలకు..

యూనిఫామ్ పంపిణీ చేయాలి : ఎంఈఓ

గట్టు : మండల వనరుల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం 2024-25 సంవత్సరానికి సంబంధించి యూనిఫాం క్లాత్ ను మండల ఎంఈఓ ఆధ్వర్యంలో మండల మహిళ సమైక్య ఏపీఎం సాంబశివుడు కి అందజేశారు. ఈ క్లాత్ ను వచ్చే నెల జూన్ ఐదో తారీకు వరకు బట్టలు కుట్టి పాఠశాలలు తెరిచే నాటికి అన్ని పాఠశాలకు అందజేయాలని ఎంఈఓ నర్సిములు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులు ఎంఆర్పీ రమేష్ గౌడ్ , నరసింహులు శ్రీధర్ మహిళ సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.